క్లుప్తంగా

సమస్యలపై వినతుల స్వీకరణ



కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పన జరగాలని, ఇతర ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకూడదని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి వివిధ సమస్యలపై వివరించి వినతిపత్రాలు అందజేశారు. సమస్యలను పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సిఫార్సు చేశారు.

వైభవంగా జగన్నాథ రథయాత్ర

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): అంతర్జాయతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో ఆదివారం ఏలూరు నగరంలో జగన్నథ రథయాత్ర వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 3.30 గంటలకు స్థానిక రామకోటి ప్రాంగణం నుంచి ప్రారంభమైన యాత్ర మెయిన్ బజారు, పవర్‌పేట, జీఎస్‌టీ రోడ్డు, రామచంద్రరావు పేట, శాతవాహన నగర్‌ల మీదుగా లయన్స్ కల్యాణ మండపం వరకు వెళ్లింది. సాయంత్రం 7.30 గంటల నుంచి స్థానిక శాతవాహన నగర్‌లోని లయన్స్ క్లబ్ కల్యాణ మండపంలో జగన్నాథ స్వామికి పుష్పాభిషేకం, చప్పన్ భోగ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పూజ్య లీలా పరాయణ ప్రభు జగన్నాథుని లీలపై ప్రవచం చేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమాలను ఇస్కాన్ ఏలూరు శాఖ మేనేజర్ రాధా వల్లభ దాస్ పర్యవేక్షించారు.

పుస్తక పఠనంతో విజయం సాధ్యం

భీమడోలు: పుస్తక పఠన మే విజేతలుగా నిలుపుతుందని పలువురు వక్తలు కొనియాడారు. మండలంలోని భీమడోలు శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పాఠశాలకు చెందిన చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పుస్తక పఠనం చేసారు. భీమడోలు గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన బాలబాలికలు పాల్గొని సామూహిక పుస్తక పఠనం చేసారు. చిన్నారులు కథలు, జీవిత చరిత్రలు, దినపత్రికలు చదివారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మోహనరావు, కడగల సత్యనారాయణ, పాఠకులు, చిన్నారులు పాల్గొన్నారు.

నాడు పడిగాపులు.. నేడు ఇంటికే పింఛన్

- వృద్ధులు, వికలాంగుల్లో సంతోషం
- ఏలూరు మండలంలో లబ్ధిదారులు 5,103 మంది
- రూ.40.96 కోట్లు అందజేత
- 120 మంది వలంటీర్ల సేవలు

ఏలూరు రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పింఛన్ పంపిణీ వ్యవస్థకు కొత్త భాష్యం చెప్పింది. ప్రతినెలా ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చేయించి, వృద్ధులు, వికలాంగులు, వితంతువుల మన్ననలు అందుకుంటోంది. కొత్త పింఛన్ కోసం రాజకీయ నాయకులు, పెద్దలు చుట్టూ తిరగాల్సిన పని లేకుండా చేసింది. వృద్ధులు, వికలాంగులు, వితంతువుల వద్దకే వలంటీర్లను పంపించి అర్హత పత్రాలు సేకరిస్తోంది. దరఖాస్తుదారులకు శ్రమ లేకుండా అవసరమైన పత్రాలను వలంటీర్ల ద్వారానే ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తోంది. కొత్తగా అర్హత పొందిన వారికి ఆరు నెలలకు ఒకసారి కొత్త పింఛన్లు మంజూరు చేస్తోంది. ఏలూరు మండలంలోని 15 గ్రామాల్లో 5,103 మంది పింఛన్‌దారులకు నాలుగేళ్లుగా రూ.40 కోట్ల 96 లక్షలు పింఛన్ రూపంలో అందించింది. ఇందుకోసం ఏకంగా 120 మందికి పైగా వలంటీర్లు సేవలు అందిస్తుండడం విశేషం.

గతంలో విభజించి.. ఉసూరుమనిపించి

గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు కొత్త పింఛన్ మంజూరు అధికారం టీడీపీ నాయకుల చేతుల్లో పెట్టిన సంగతి తెలిసిందే. ఏలూరు మండలంలో టీడీపీ నాయకులు జన్మభూమి కమిటీలుగా ఏర్పడి పేదలను పార్టీ, కుల, మతం, వర్గాలుగా విభజించి పింఛన్ మంజూరు చేసేవారు. పచ్చనేతల అవినీతి, అక్రమాలు ప్రశ్నించిన కుటుంబాలకు పింఛన్ అందకుండా అడ్డుకున్నారు. 2015 – 2016లో మాదేపల్లి గ్రామంలో 12 మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్ రద్దు చేసిన విషయం విదితమే. నాడు బాధితులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదు. జన్మభూమి కమిటీ సిఫార్సు చేస్తేనే పింఛన్ మంజూరౌతుందని అధికారులు సైతం చెప్పేశారు. దీంతో గత్యంతరం లేక పింఛన్‌దారులు కోర్టును ఆశ్రయించి ప్రభుత్వంపై పోరాటం చేశారు. రెండేళ్ల పాటు సాగిన ఈ పోరాటంలో పలువురు పింఛన్‌దారులు అనారోగ్యంతో తనువు చాలించారు. ఆఖరికి కోర్టు ఆదేశాల మేరకు అధికారులు బాధితులకు పింఛన్ అందజేశారు. ఇదే విధంగా పలు గ్రామాల్లో జన్మభూమి కమిటీ సభ్యులు అర్హులకు పింఛన్ మంజూరు కాకుండా అడ్డుకుని నానా అగచాట్లకు గురిచేశారు. ఆరునెలల పాటు సగం పింఛన్ డబ్బు లంచంగా ఇవ్వాలంటూ షరుతు విధించి కొత్త పింఛన్ల మంజూరు చేసిన దాఖలాలు ఉన్నాయి. అర్హత లేకపోయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ సానుభూతిపరులకు సైతం ఇష్టానుసారంగా పింఛన్లు మంజూరు చేశారని పలువురు బాధితులు వాపోతున్నారు.



శనివారపుపేట శ్రీరామ్‌నగర్‌లో వృద్ధురాల నుంచి బయోమెట్రిక్ సేకరిస్తున్న వలంటీర్ (ఫైల్)



చొదిమెళ్లలో వృద్ధురాలికి పింఛన్ సొమ్ము అందిస్తున్న వలంటీర్ (ఫైల్)

ఇంటింటికీ పింఛన్ పంపిణీ



పింఛన్ల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. గత ప్రభుత్వ హయాం మాదిరిగా లబ్ధిదారులు పింఛన్ రాలేదని, ఆలస్యమవుతోందనే ఫిర్యాదులు లేవు. ప్రతినెలా 1వ తారీఖున పింఛన్ల పంపిణీ దాదాపు 99 శాతం పూర్తవుతుంది. అందుబాటులో లేనివారికీ 1వ తేదీనే వలంటీర్లు పింఛన్ అందిస్తున్నారు. కొత్త పింఛన్ల కోసం ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తున్నాం.

– ఎం.సరళకుమారి, ఇన్‌చార్జి ఎంపీడీఓ

సంతోషంగా ఉంది



నేను వలంటీర్‌గా పని చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ప్రతినెల 1వ తేదీనే ఇంటింటికీ వెళ్లి పింఛన్ అందిస్తాను. వృద్ధులు, వికలాంగుల ముఖంలో సంతోషం చూస్తే నాకు ఎంతో తృప్తి అనిపిస్తోంది. ఎలాంటి సిఫార్సు లేకుండా అర్హత గల వారికి కొత్త పింఛన్లకు దరఖాస్తు చేస్తాను. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాకు ఇలాంటి గొప్ప బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు.

– బోకినాల సురేంద్ర, శనివారపుపేట

మోదీ పాలనలోనే దేశాభివృద్ధి

ఏలూరు రూరల్: నరేంద్రమోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లోపై అభివృద్ధి బాట పట్టిందని బీజేపీ గోదావరి జోనల ఇన్‌చార్జి గారపాటి సీతా రామాంజనేయచౌదరి అన్నారు. ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించిన కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనపై మేధావులు సదస్సులో ఆయన మాట్లాడారు. మోదీ చేపట్టిన జనధన్ బ్యాంక్ ఖాతాలు, ముద్ర రుణాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్‌తో పాటు జాతీయ రహదారులు నిర్మాణం, విమానాశ్రయాల అభివృద్ధి వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగు నింపాయన్నారు. బీజేపీ అధికారి ప్రతినిధి చందు సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాట్రు విజయ్, శరణాల మాలతీ రాణి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పోలవరంలో బహిరంగ సభ

ఏలూరు రూరల్: పోలవరం నిర్మాణంపై ప్రజలను చైతన్య పరుస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఏలూరులో నిర్వహించిన పార్టీ సమావేశ వివరాలు వెల్లడించారు. పోలవరం తక్షణం నిర్మించాలని కోరుతూ సోమవారం పోలవరంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. నిర్వాసితులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, పి.మధు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్ తులసీరెడ్డి, టీడీపీ నేత గోరంట్ల బుచ్చయ్యచౌదరి, జనసేన నాయకులు కందుల దుర్గేష్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు

ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు టౌన్: దేశానికే ఆదర్శవంతమైన పాలన అందిస్తూ.. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం 104వ రోజు ఏలూరు 47వ డివిజన్ తంగెళ్లమూడి వంతెన సమీపంలోని నెహర్ మసీదు పోస్టాఫీస్ సమీపం నుంచి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? సమస్యలు ఉన్నాయా? అంటూ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ పేదలకు విద్య, వైద్యాన్ని ఉచితంగా మరింత చేరువ చేయాలనే ఆకాంక్షతో సీఎం జగన్ ఆయా రంగాల్లో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో నోటీస్ బోర్డులు వెలిసే స్థాయికి చేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ బడుల్లోని టెన్త్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటుకున్నారని వివరించారు. పేదలు ఆధునిక వైద్యానికి దూరం కాకూడదనే ఉన్నతాశయంతో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత విస్తృతం చేశారని, 108, 104 వాహనాలు, ఫ్యామిలీ డాక్టర్, వైఎస్సార్ విలేజ్ క్లీనిక్స్, వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లీనిక్స్, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుతో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు తీవ్ర కృషి చేస్తున్నారని చెప్పారు. తొలుత ఏలూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నెరుసు చిరంజీవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఇడా చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి, నగర డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బండారు కిరణ్‌కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు, కార్పొరేటర్లు నున్న స్వాతిశ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, తుమరాడ స్రవంతి, పిల్లంగోళ్ల శ్రీదేవి, పొలిమేర దాసు, కలవకొల్లు సాంబ, దేవరకొండ శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్లు మేతర సురేష్, కొరాడ బాబు, యుగంధర ప్రసాద్, నాయకులు ప్రత్తిపాటి తంబి, దొంగ రామాంజనేయులు, ఆచంట వెంకటేశ్వరరావు, నిడికొండ నరేంద్ర, వైఎస్‌వీ శివరావు, యల్లాపు మోజెస్, రియాజ్ ఆలీఖాన్, పొలిమేర హరికృష్ణ, భోగిశెట్టి పార్వతి, మున్ని, లూటుకుర్తి సుభాష్, పిట్టా ధనుంజయ్, ఇనపనూరి జగదీష్, నాగేశ్వరరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



తంగెళ్లమూడి ప్రాంతంలో మహిళకు పథకాల బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే నాని, చిత్రంలో ఇడా చైర్‌పర్సన్ ఈశ్వరి, తదితరులు

ఫొటో, వీడియోగ్రాఫర్ల కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం నగరంలోని కర్షభక్తుల సంక్షేమ సంఘ భవనంలో నిర్వహించారు. ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా అమీర్ బాషా, కార్యదర్శిగా కేవీ రమణారావు (చిన్ని), కోశాధికారిగా పీవీఆర్ మూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వై.సూరిబాబు, పీఆర్‌ఓగా ప్రదీప్ కుమార్, కన్వీనర్, కుటుంబ భరోసా ఇన్‌చార్జిగా ఎస్ఎన్‌డీ ప్రసాద్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫొటో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం చైర్మన్ మాదాల రమేష్, అధ్యక్షుడు మెట్ట నాగరాజు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా చైర్మన్ మరడాని రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లాలోని అన్ని మండలాల ఫొటో గ్రాఫర్ల సంఘం ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.



ప్రమాణ స్వీకారం చేసిన ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు

జలకళ బోరు ప్రారంభోత్సవం

దెందులూరు: వైఎస్సార్ జలకళ పథకం రైతులకు వరమని, రైతును రాజుగా చూడాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. ఆదివారం సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్ ఆధ్వర్యంలో రామారావుగూడెం పంచాయతీలో రైతులు కందుల దుర్గారావు, రాధాకృష్ణ, గంగరాజు పొలంలో వైఎస్సార్ జలకళ పథకంలో నిర్మించిన నూతన బోరును నాని ప్రారంభించారు. రైతులు రాధాకృష్ణ, గంగరాజు, దుర్గారావు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పర్వతనేని వెంకట్రాజు, ఎంపీటీసీ కాలి ఇశ్రాయేలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



జలకళ బోరును ప్రారంభిస్తున్న నాని, తదితరులు

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	54	అరటి కాయ (1)	07
వంకాయలు (గులాబీ)	30	చిక్కుడు కాయలు	-
వంకాయలు (కాంతులు)	40	చామదుంపలు	44
వంకాయలు (తెలుపు)	34	ములక్కాడలు	07-10
బెండకాయలు	36	కంద	48
పచ్చిమిర్చి	76-88	బీట్‌రూట్	40
కాకర కాయలు	46	కీరా దోస	44
బీరకాయలు	44	ఫ్రెంచ్‌బీన్స్	-
బీరకాయలు (పందిరి)	54	అల్లం	230
క్యాబేజీ	24	కొత్తిమీర (కట్ట)	25-45
క్యారెట్	36	పాలకూర	10
దొండకాయలు	28	చుక్కకూర	10
బంగాళదుంపలు	22	తోటకూర	10
ఉల్లిపాయలు	20	గోంగూర	07
గోరుచిక్కుడు	40	పుదీనా	05
దోసకాయలు	16	బఠాణీ	-
ఆనబకాయ (1)	15	క్యాప్సికమ్	80
పొట్లకాయ(1)	15	చిలకడదుంప	24

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	26
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	34
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	37
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	29

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	25
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	20
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	15
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	23
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	13
ఏలూరు – బీహెచ్‌ఈఎల్	22.15	34820	30
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	09.00	4794	34
ఏలూరు –తిరుపతి	16.00	4830	25
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు –విశాఖపట్నం	22.00	4838	32

ప్రారంభానికి సిద్ధంగా ప్రభుత్వ భవనాలు





ఎంఎంపురంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న గ్రామ సచివాలయం, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ భవనం

భీమడోలు: పూళ్ల పంచాయతీ శివారు ఎంఎంపురంలో గ్రామ సచివాలయం–3, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ భవనం (ఆర్‌బీకే)లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. సచివాలయ నిర్మాణానికి రూ.40లక్షలు, ఆర్‌బీకే నిర్మాణానికి రూ.21.80లక్షలతో నిర్మించి ఈ భవనాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఈనెల 27వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు చేతుల మీదుగా ఈ భవనాలను ప్రారంభించేందుకు అధికారులు తగు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామానికి చెందిన డాక్టర్ పుప్పాల గోవర్ధన రామనుజం, వారి కుటుంబ సభ్యులు 20 సెంట్ల స్థలాన్ని దానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. దీనితో గ్రామంలో నూతన భవన నిర్మాణ పనులు శరవేగంగా జరిగాయి. గ్రామ ప్రజలు, రైతులకు అందుబాటులోకి రానున్నాయి. ఉంగుటూరు నియోజవర్గంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ భవనాల నిర్మాణాల విషయంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా కొత్త భవనాలను నిర్మించారు. వాసుబాబు స్వగ్రామం ఎంఎంపురంలోని వారి కుటుంబ సభ్యులు విద్యావేత్త డాక్టర్ పుప్పాల గోవర్ధన రామానుజంతో పాటు వారి కుటుంబ సభ్యులతో చర్చించి ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు స్థలం కేటాయించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలందించాలన్న ఏకైక లక్ష్యంగా గ్రామంలోని గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసారు. ప్రతి గ్రామంలో రూ.60 నుంచి 80లక్షలతో కొత్త భవనాలను నిర్మించారు. జూలై 1 నుంచి మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు సేవలందించేందుకు వారితో మాట్లాడేందుకు సచివాలయాలు వేదికలు కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ భవనాలు నిర్మించడంతో ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. స్థల దాతలను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

77,166 జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

దెందులూరు: మండలంలో 77,166 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు ఇచ్చామని ఎంఈఓ–1 సీహెచ్ బుద్ధావ్యాస్ అన్నారు. మండలంలో 74 పాఠశాలల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సమన్వయం, ప్రణాళికతో విద్యార్థులకు సకాలంలో పాఠశాల తెరిచిన 10 రోజులలోపే పంపిణీ పూర్తి చేయడం విశేషమన్నారు. ఆలస్యం కాకుండా విద్యార్థులకు అసౌకర్యం లేకుండా జేవీకేలు అందజేసినట్టు చెప్పారు.

కౌలు రైతులకు కార్డుల పంపిణీ

దెందులూరు: మండలంలో 17 పంచాయతీల్లో ఇప్పటి వరకు కౌలురైతులకు 2 వేల కార్డులు అందజేస్తామని దెందులూరు మండల వ్యవసాయ శాఖాధికారి గద్దె రమేష్ బాబు అన్నారు. ఆదివారం రైతు భరోసా కేంద్రంలో కౌలు రైతుల కార్డుల మంజూరు ప్రక్రియలో ఆయన మాట్లాడుతూ దెందులూరు మండలానికి 3,200 కౌలు రైతుల కార్డుల పంపిణీ లక్ష్యాన్ని ఇచ్చారన్నారు. ఇంకా 1,200 మంది రైతులు కార్డులు తీసుకోవాల్సి ఉందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులు విత్తనాలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు.

సీఎం జగన్ అభిమాని మోటారుసైకిల్ యాత్ర



రాజును అభినందిస్తున్న నాయకులు ఏసుబాబు, గణపతి

దెందులూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి మరోసారి ముఖ్యమంత్రి కావాలని నెల్లూరు జిల్లా జలగంటి మండలం అన్నవరం గ్రామస్తులు వైఎస్ జగన్ అభిమాని అడవికొట్టు రాజు అన్నారు. ఆదివారం నెల్లూరు జిల్లా నుంచి మోటారుసైకిల్‌పై పార్టీ జెండాను పెట్టుకుని దెందులూరు మీదుగా వెళ్తున్న రాజును శ్రీ వేంకటేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఫణికుమార్ పలకరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత నెల 14 నుంచి మోటారుసైకిల్ యాత్ర చేస్తున్నానని ఇప్పటి వరకు 102 నియోజకవర్గాలు యాత్ర చేశానన్నారు. 103వ నియోజకవర్గంగా దెందులూరు వచ్చానని చెప్పారు. ఫణికుమార్‌తోపాటు మండల సచివాలయ కన్వీనర్ కట్టా ఏసుబాబు, నాయుడు గణపతి తదితరులు రాజును కలిశారు.

సాహిత్యం ద్వారా సమాజ చైతన్యం

గణపవరం: సాహిత్యం ద్వారా సమాజాన్ని చైతన్యపరచి, మేల్కొలిపే విధంగా ఉండాలని ప్రముఖ ఆధ్యాత్మిక, సాహితీవేత్త, కృష్ణా జిల్లా రచయితల సంఘం కార్యదర్శి భమిడిపాటి బాలత్రిపురసుందరి అన్నా రు. ఆదివారం గణపవరం కేవీపీ పంక్షన్ హాలులో ప్రముఖ ఆగమ, ఆధ్యాత్మిక సాహితీ సంస్థ శ్రీవిష్ణుసాయి జ్ఞానజ్యోతి సంస్థ రజతోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులను, సాహితీ వేత్తలను సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. కవి సమ్మేళనాలు నిర్వహించారు. 2022వ సంవత్సరం కవితల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. 25 సంవత్సరాల కార్యక్రమాల నివేదికలను చదివి వినిపించారు. జ్ఞానజ్యోతి సంస్థకు అండగా నిలిచిన 25 మంది దంపతులను సత్కరించారు. సాహితీ ప్రముఖులు పెద్దింటి కిరణ్‌కుమార్, చక్రవర్తుల సుబ్బారావు, పల్లిపట్టు నాగరాజు పాల్గొన్నారు.